క్లుప్తంగా

బీవీపీ సేవా కార్యక్రమాలు

స్టేషన్ మహబూబ్‌నగర్: భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడు తామని ప్రతినిధి జి.పాండురంగం అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తీర్మానం చేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, సంస్కృతిని పెంపొందించేందుకు భారత్‌కో జానో, జాతీయ బృందగాన పోటీలు, గురువందన్, యోగాడేతో పాటు దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీకి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సభ్యులు రమేష్ చందర్, భూష ణ్‌పాండే, చంద్రుడు, వీఎస్ఆర్‌కే ప్రసాద్, రాం చందర్, ఎ.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బులతో పింఛన్లు



అడ్డాకుల: జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్ రెడ్డి గురువారం పలువురికి తన సొంత డబ్బు లతో పింఛన్లు అందజేశారు. షాహీన్‌బేగంకు రూ.2 వేలు, దివ్యాంగ బాలుడు కురుమూర్తికి రూ.2 వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఉప్పరి రామచంద్రయ్య వైద్య ఖర్చులకు రూ.3 వేల నగదును జెడ్పీటీసీ పంపించగా.. స్థానిక నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కార్య క్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు ఖాజా షౌరి, శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీనర్సింహ, బొడ్డు రమే ష్, బాలరాజు, దానేలు, పురేందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

24న పాలెంలో విత్తన మేళా

దేవరకద్ర: పాలెం వ్యవసాయ పరిశోధన కేం ద్రంలో ఈ నెల 24న విత్తన మేళా కొనసాగు తుందని.. ఆసక్తి గల రైతులు హాజరు కావాలని మండల వ్యవసాయ అధికారి రాజేం దర్ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మేళాలో వివిధ రకాల నాణ్యమైన విత్తనాలను ప్రదర్శించడంతో పాటు విక్రయిస్తారని.. అలాగే రైతులకు పంటల సమగ్ర సమాచారం గురించి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

కొనసాగుతున్న వేసవి శిబిరం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రం లోని వాగ్దేవి కళాశాలలో కలాం డ్రీ ఫోర్స్ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు గురువారం సైన్సుకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

118వ రోజుకు చేరిన దీక్షలు



కోయిల్‌కొండ: ప్రభుత్వం స్పందించి గార్లపహా డ్‌ను మండలం చేసే వరకు దీక్షలు కొనసాగి స్తామని జేఏసీ మండల కన్వీనర్ రామునా యక్, కో–కన్వీనర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం దీక్షలో పాల్గొని మాట్లాడారు. 15 గ్రామాల ప్రజల మద్దతుతో 118 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపో వడం దారుణమన్నారు. కార్యక్రమంలో మం డల సాధన సమితి సభ్యులు చింతకింది వెంక టేష్, దమాయపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

గోశాలకు పశుగ్రాసం వితరణ



గండేడ్: మండలంలోని రంగారెడ్డిపల్లి, చిన్నవా ర్వాల్, పెద్దవార్వాల్, మహమ్మదాబాద్ మం డలం దేశాయిపల్లికి చెందిన పలువురు యువ కులు గురువారం ఆయా గ్రామాల నుంచి పశుగ్రాసం సేకరించారు. సేకరించిన గ్రాసాన్ని ట్రాక్టర్లలో వికారాబాద్ జిల్లా దుద్యాల్ మం డలం హకీంపేటలో కొనసాగుతున్న గోశాలకు అందజేశారు. కార్యక్రమంలో యువకులు వెంకట్రాములు, రాజు, కుర్మయ్య, దామోదర్ రెడ్డి, శ్రీను, రాజు, మహేశ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి.. చిత్రంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి తదితరులు

చిన్నచింతకుంట: బీఆర్ఎస్ పార్టీ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిం చిన ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్యఅ తిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 65 వేల మంది రైతులకు రైతుబంధు, 8 వేల మం దికి సీఎం రిలీఫ్ ఫండ్, 19 వేల మందికి కల్యాణల క్ష్మి, షాదీముబారక్, 45 వేల మందికి ఆసరా పిం ఛన్లు అందుతున్నాయని వివరించారు. బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సిలిండర్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని మండిపడ్డారు. ప్రజలు బీజేపీ దోపిడీని గమనించి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధం గా ఉన్నారన్నారు. చిన్నచింతకుంట ప్రజల చిరకాల కోరిక వాగుపై వంతెన నిర్మాణం త్వరలోనే పూర్తవు తుందని తెలిపారు. వంతెన నిర్మాణానికి సీఎం కేసీ ఆర్‌ను కోరిన వెంటనే నిధులు మంజూరు చేశారని.. పనులు తుదిదశకు చేరుకున్నాయని, త్వరలోనే అం దుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. ఇప్ప టికే నియోజకవర్గంలోని రెండు ఊకచెటు వాగులపై 21 చెక్‌డ్యాంలు నిర్మించగా.. మరో 9 నిర్మాణాలకు రూ.70 కోట్లు మంజూరయ్యాయన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం కేసీఆర్‌కు అందరూ అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం మన అదృ ష్టమన్నారు. దేశంలో 70 ఏళ్ల కిందట ఏర్పడ్డ రాష్ట్రాల కంటే తొమ్మిది ఏళ్ల క్రితం ఏర్పడ్డ తెలంగా ణ అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, సీఎంఆర్ ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశం లోని ఇతర రాష్ట్రాల్లో అమలు కావడం లేదని తెలి పారు. ఇదిలా ఉండగా సమావేశం జరిగే సమయం లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన బీఎస్పీ నాయకు లకు బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనగా పోలీసుల జోక్యంతో సద్దు మణిగింది. అనంతరం అప్పంపల్లిలో ప్రాథమిక వ్యవసాయ కేంద్రం గోదాం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే ముచ్చింతలలో మినీ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీపీ హర్షవ ర్ధన్‌రెడ్డి, చిన్నచింతకుంట, అడ్డాకుల జెడ్పీటీసీ సభ్యులు వట్టెం రాజేశ్వరి రాము, రాజశేఖర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు కరుణాకర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మోహన్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు ఉషారాణి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట రాము, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ మన్యం గౌడ్, దేవరకద్ర మార్కెట్ కమిటీ సభ్యుడు దశరథ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కార్యకర్తలు

బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: మహిళా రెజ్లర్లపై లైం గిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్ల వెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల ఎదుట మల్లయోధుల పోరాటానికి సంఘీభావంగా నిరసన ప్రదర్శన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. న్యాయం కోసం పోరా డుతున్న రెజ్లర్ల విషయంలో కక్ష సాధింపు మానుకో వాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, డీవైఎఫ్ ఐ, ఐద్వా, టీపీఎస్‌కే సంఘాల నాయకులు కిల్లెగో పాల్, రాంరెడ్డి, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శనలో ప్రజాసంఘాల నాయకులు

బీఆర్ఎస్‌ది రైతురాజ్యం



మోతీఘణాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న టీజీసీ చైర్మన్ వాల్యానాయక్

బాలానగర్: తెలంగాణ రాష్ట్రంలో రైతురాజ్యం కొన సాగుతోందని.. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథ కాలు తీసుకొచ్చి అమలు చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని టీజీసీ చైర్మన్ వాల్యానాయక్ అన్నారు. గురువారం మండలం లోని మోతీఘణాపూర్, చిన్నరేవల్లి, మొదంపల్లి, హేమాజీపూర్, పెద్దరేవల్లి తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ రజి నితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుల కోసం నిరంతర ఉచిత విద్యుత్, ధరణితో పాటు రైతుబంధు, రైతుబీమా, గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారం భించినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని.. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తా మని, తొందరపడి దళారులను ఆశ్రయించి మోస పోవద్దని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఎం నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు మాలతి, మనోజ్ఞారెడ్డి, లక్ష్మి, నాగేష్, సువర్ణ, రేష్మ, లక్ష్మణ్ నాయక్, యాదిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రమౌళి, మనోహర్‌రెడ్డి, నర్సిం హులు, శివానందరెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతు చేపట్టరూ..

భూత్పూర్: పట్టణంలోని చౌరస్తా నుంచి జడ్చర్ల వైపు వెళ్లే అంతర్గత రహదారి మరమ్మతు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా ఒకసారి మాత్రమే బీటీ వేసి వదిలేయడంతో గుంతలమ యంగా మారడంతో పాటు రహదారి పక్కనే ఉన్న ఇళ్లలోకి దుమ్ము చేరుతోందని తెలిపారు. ఇటీవల ఎల్‌అండ్‌టీ కంపెనీ వారు లీజులో భాగంగా వం తెనకు మూడు వైపులా బీటీ వేశారని.. చౌరస్తా నుం చి జడ్చర్ల వైపు వెళ్లే ఇంటర్నల్ బీటీ రోడ్డును మాత్రం అలాగే వదలేసి వెళ్లారని తెలిపారు. పుర అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని వాహనదారులు, బీసీకాలనీవాసులు కోరుతున్నారు.



బీటీ వేయకుండా వదిలేసిన రహదారి

రాయితీపై జీలుగ విత్తనాలు

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని కోటకదిర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం లో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి బి.వెం కటేష్, సింగిల్‌విండో చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి రైతులకు రాయితీ జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా డీఏఓ మాట్లాడుతూ.. పచ్చిరొట్ట పైర్లు (జీలుగ, జనుము, పిల్లిపెసర) సాగు చేసి భూమిలో కలియదున్నడంతో నేలలు సారవంతంగా మారు తాయన్నారు. అంతేగాకుండా నత్రజని శాతం పెరిగి రసాయన ఎరువుల వినియోగం 25 నుంచి 30 శాతం వరకు తగ్గించుకోవచ్చని వివరించారు. వ్యవసాయశాఖ 65 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్త నాలను అందిస్తుందని తెలిపారు. ఏఓ ఇష్రత్ సుల్తానా, ఏఈఓ కృష్ణకాంత్, హనీఫ్ పాల్గొన్నారు.



రహదారి విస్తరణ ప్రారంభం

- రెండు అండర్‌పాస్‌లు, ఒక పెడస్టిక్ అండర్‌పాస్ నిర్మాణం
- హైస్కూల్ వైపు రెండు.. కళాశాల వైపు ఒక సర్వీస్ రోడ్డు



మెయింటెనెన్స్ వాల్ నిర్మాణం

జడ్చర్ల టౌన్: పుర పరిధిలోని సిగ్నల్‌గడ్డ వద్ద ఎట్టకే లకు జాతీయ రహదారి 167 విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. ఎల్ఐసీ కార్యాలయం నుంచి డిగ్రీ కళాశాల మహిళా హాస్టల్ వరకు సుమారు 700 మీటర్ల మేర వాల్‌తో కూడిన ఫ్లైఓవర్ మొదట మంజూరైంది. స్థానికులు వ్యతిరేకించడంతో స్పం దించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి రద్దు చేయించారు. ఫ్లైఓవర్ స్థానంలో సాధారణ నాలుగు లేన్ల రహదారి నిర్మాణం చేపడుతున్నారు. రూ.45 కోట్లతో చేపడుతున్న నిర్మాణం ఇప్పటికే పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ అనేక కారణాలతో జాప్యం జరిగింది. ఆటంకాలను అధిగమించి కొద్ది రోజుల క్రితం పనులు ప్రారంభించగా.. ప్రస్తుతం డిగ్రీ కళాశాల ఎదుట మెయింటెనెన్స్ వాల్ నిర్మాణం చేపడుతున్నారు. విద్యుత్ స్తంభాల మార్పు, చెట్ల తొలగింపు పూర్తిచేసి అవసరమైన మేర స్థలాన్ని చదును చేశారు. కళాశాల వైపు మాత్రమే మెయింటెనెన్స్ వాల్ రాగా.. హైస్కూల్ వైపు రెండుదిక్కుల గోడ నిర్మించనున్నారు. రైల్వే బ్రిడ్జి నుంచి ఇటు ఉన్నత పాఠశాల వరకు.. అటు పాతబస్టాండ్ రోడ్డులో ఉన్న అభిరుచి హోటల్ వరకు వీటిని నిర్మించనున్నారు. మెయింటెనెన్స్ వాల్ పక్కన ఫుట్‌పాత్, మురుగుకాల్వ, సర్వీస్ రోడ్డు నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇక బాదేపల్లి ఉన్నత పాఠశాల వైపు రహదారికి ఇరువై పులా సర్వీస్‌రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం అంబేడ్కర్ చౌరస్తా వద్ద కూడలి నిర్మించి జాతీయ రహదారిపై వాహన రాకపోకలు కొనసా గిస్తారు. క్రాస్‌రోడ్డు నుంచి వచ్చే వారు నేరుగా జాతీయ రహదారి పైనుంచి పాతబస్టాండ్‌కు వెళ్లేలా రోడ్డు వేయనున్నారు.

సిగ్నల్‌గడ్డ రైల్వే వంతెన వద్ద..

సిగ్నల్‌గడ్డ రైల్వే వంతెన వద్ద రెండువైపులా రెండు అండర్‌పాస్‌లు నిర్మిస్తున్నారు. హైస్కూల్ నుంచి వెళ్లే వారికి మాత్రం సర్వీస్‌రోడ్డు నుంచి అండర్ పాస్ ద్వారా పాతబస్టాండ్ వెళ్లాల్సి ఉంటుంది. అలాగే డిగ్రీ కళాశాల, స్టేడియం తదితర ప్రాం తాల నుంచి పట్టణంలోకి వెళ్లాలనుకునే వారు రైల్వే బ్రిడ్జి పక్కన నిర్మించే అండర్‌పాస్ నుంచి సర్వీ స్ రోడ్డు మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇక కళా శాల విద్యార్థులు జాతీయ రహదారి దాటకుండా సెయింట్ ఆగ్నేస్ దుకాణ సముదాయం వద్ద పెడ స్టిక్ అండర్‌పాస్ (పాదచారులు దాటేందుకు అను వుగా అండర్‌పాస్) నిర్మిస్తున్నారు. మొత్తం 700 మీటర్ల రోడ్డు నిర్మాణంలో 60 మీటర్ల రైల్వేబ్రిడ్జ్, బ్రిడ్జ్‌కు రెండు వైపులా 20 మీటర్ల చొప్పున రెండు అండర్‌పాస్‌లు ఉన్నాయి. సర్వీస్ రోడ్డు, ఫుట్ పాత్, మురుగు కాల్వలు వదిలేస్తే 15 మీటర్ల వెడ ల్పుతో నాలుగు లేన్ల రహదారి వేయనున్నారు. ఇం దులో మీటరు డివైడర్ నిర్మాణం చేపట్టనున్నారు. ఎంతోకాలంగా పట్టణవాసులు, వాహనదారులు ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణ పనులు ఏడాదిలో పూర్తి కావాల్సి ఉంది.



రోడ్ నిర్మాణ నమూనా చిత్రం

అభివృద్ధికి ఆకర్షితులయ్యే వలసలు

- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ: పార్టీ పటిష్టతకు పనిచేసే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని.. అభివృ ద్ధికి ఆకర్షితులయ్యే వివిధ పార్టీలకు చేరిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మం త్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండలకేం ద్రంలో బీజేపీకి చెందిన మేడి నర్సింహులు, శ్రీని వాస్, రాజేష్, రమేష్, బాలరాజు, మల్లేష్, తిరుప తయ్యతో పాటు మండల వీహెచ్‌పీ అధ్యక్షుడు వీరే ష్, వివిధ గ్రామాల దివ్యాంగులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 70 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఎనిమిదేళ్లలో జరిగింద న్నారు. ఇక్కడ అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలవడం లేదని తెలి పారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు..

మండల పర్యటనలో భాగంగా మంత్రి శ్రీనివా స్‌గౌడ్ వివిధ అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. యారోనిపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం, మాధారంలో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, ర్యాకమకొండ గుట్టపై రూ.10 లక్షలతో నిర్మించిన కిచెన్‌షెడ్‌ను ప్రారంభించారు. అదేవిధంగా ముని మోక్షంలో 1.4 కిలోమీటర్ల బీటీ రోడ్డు పునరుద్ధరణ, రూ.1.02 కోట్లతో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, జెడ్పీ టీసీ సభ్యుడు విజయనిర్మల, మండలపార్టీ అధ్య క్షుడు కరుణాకర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రేవతి, సుధారాణి, ర్యాకంతో పాటు మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



యారోనిపల్లిలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

బాధితులను పరామర్శించిన జీఎంఆర్



అడ్డాకులలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జి.మ ధుసూదన్‌రెడ్డి గురువారం మండలంలో పర్యటిం చారు. ఇటీవల మృతిచెందిన మంగలి బాలస్వామి, మన్యం కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. మానసిక వైకల్యంతో బాధపడుతున్న మహ్మద్ ఖాజా కుమార్తెను పరామర్శించి ప్రభుత్వం నుంచి పింఛన్ వచ్చే వరకు నెలకు రూ.2 వేలు ఇస్తానని హామీ ఇచ్చి నగదు అందజేశారు. అదేవిధంగా అనారోగ్యానికి గురైన ఎస్సీకాలనీకి చెందిన నాగమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థి తిపై వాకాబు చేశారు. బాధితులకు అండగా ఉం టానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జగ దీశ్వర్, విజయమోహన్‌రెడ్డి, సయ్యద్ షఫీ, శరత్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, నిరంజన్, బాలయ్య, కృష్ణయ్య తది తరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలు ఎండకుండా చూడాలి

- డీపీఓ వెంకటేశ్వర్లు

భూత్పూర్: గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఎం డకుండా చూడాలని డీపీఓ వెంకటేశ్వర్లు సర్పం చ్‌లను ఆదేశించారు. గురువారం మండలంలోని కొత్తూర్, తాటిపర్తిలోని నర్సరీలు, పారిశుద్ధ్య పనులు, శ్మశానవాటికలు, సెగ్రిగేషన్ షెడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లోని డ్రెయినేజీలను శుభ్రం చేయాలని, శ్మశానవాటికల్లో నీటి సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ విజ యకుమార్, సర్పంచులు వెంకటయ్య, యాదయ్య, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..

అడ్డాకుల: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై సర్పం చులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అటవీశాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ కోరారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గురువారం మండలంలోని బలీ దుపల్లి, కన్మనూర్‌లో ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. వీధులు, మురుగు కాల్వ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో పిచ్చి, కంప చెట్లు లేకుండా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంజుల, ఎంపీఓ విజయకుమారి, కార్యదర్శులు కల్యాణి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



తాటిపర్తి నర్సరీలో మొక్కలు పరిశీలిస్తున్న డీపీఓ

‘బీసీబంధు అమలు చేయాలి’

మహబూబ్‌నగర్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం దళితబం ధు మాదిరిగానే బీసీబంధు అమలు చేసి పేద బీసీ లను ఆదుకోవాలని బీసీ మేధావుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. దేశంలోని అనేక రాష్ట్రా లతో పాటు తెలంగాణలోనూ బీసీల జనాభా 60 శాతానికిపైగా ఉందని.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలను కేటాయించాలని కోరారు. అదేవిధంగా ఇప్పటి వరకు చాలా కులాలకు కార్పొరేషన్లు, ఫెడరేషన్లు లేవని తెలిపారు. బీసీలం టే ఎన్నికల్లో ఓటు వేసే యంత్రాలేనా.. వారికి హక్కులు ఉండవా అని ప్రశ్నించారు. ప్రతి కులానికి ప్రభుత్వం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయం గా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావే శంలో నాయకులు బాలరాజు, ఊశన్న, శ్రీనివా సులు, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొ న్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ



తేమ శాతం పరిశీలిస్తున్న ఏఓ ఫణీషా

గండేడ్: మండలంలోని మన్సూర్‌పల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని గురు వారం మండల వ్యవసాయ అధికారి ఫణీషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి.. తూకం ఎలా వేస్తున్నారని నిర్వాహకు లను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. టోకన్ల ప్రకారం తూకం వేయాలని.. ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని సూచించారు. నీడ, నీటివసతి కల్పించాలన్నారు. తేమశాతం 17 కంటే తక్కువ ఉండకుండా చూడాలని కోరారు.

‘డీఎస్పీ’ ఆందోళన

మహబూబ్‌నగర్ రూరల్: ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగ పుస్తకం ఇవ్వాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్య క్షుడు రాములు కోరారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ పుస్తకాల పంపిణీకి స్పందించకపోవడాన్ని నిర సిస్తూ గురువారం స్థానిక అం బేడ్కర్ చౌరస్తాలో డీఎస్పీ నాయకులు ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ శంక ర్‌కు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో నాయ కులు తిరుమలయ్య, రాము లు, యాదయ్య, శ్రీనివాస్, ఆంజనేయులు, నాగన్న, రం గన్న పాల్గొన్నారు.

మొక్కలు సిద్ధం చేయాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ జయరాములు

కోయిల్‌కొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే హరితహారం కార్యక్రమం విజయవంతం చేసేందుకు మొక్కలు సిద్ధం చేయాలని ఎం పీడీఓ జయరాములు కోరారు. గురువారం మండలంలోని ఇబ్రహీంనగ ర్‌లో నర్సరీని, గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్య క్రమాల నిర్వహణను పరిశీలించారు. స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు అధికారులకు సహకరించాలని కోరారు. ఏపీఓ నర్సయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కళాజాతా

అడ్డాకుల: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం సాయంత్రం ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సురక్ష పోలీసు కళాబృం దం ఆధ్వర్యంలో సామాజిక కళాజాతా నిర్వహించారు. బాలలు క్రమశిక్ష ణతో మెలుగుతూ చదువుపై దృష్టి సారించాలని, స్వయంకృషితో సన్మా ర్గంలో నడవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణం గా ముందుకు సాగాలని కోరారు. పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, నిర్ల క్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు. కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసయ్య, గ్రామస్తులు భీమన్నయాదవ్, దేవేం దర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.